# బాబాయ్ పై కత్తితో దాడిచేసిన అన్న కుమారుడు

- గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్యామ్.
- మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన శ్యామ్ భార్య అనిత
- హత్యాయత్నం క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు




వివరాలు 8లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం12 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## అక్రమ ఇసుక రవాణా ..

# మాఫియా తెగింపు



- పోలీసులపైకే ట్రాక్టర్ ఎక్కించే యత్నం!
- రాజకీయ ఒత్తిడిలో పోలీసులు
- ఖాకి కె రక్షణ కరువు బషీరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత

బషీరాబాద్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో అక్రమ ఇసుక రవాణా మాఫియా పరాకాష్ఠకు చేరుకుంది. తమ అక్రమ దందాకు అడ్డుగా నిలిచిన పోలీసులపైకే ఇసుక ట్రాక్టర్‌ను ఎక్కించేందుకు డ్రైవర్ తెగబడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అడ్డొస్తే గుద్దుడే అన్నట్టు... అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను బషీరాబాద్ మండలం ఎక్మాయి వాగు నుండి దామర్ చెడ్ గ్రామానికి అక్రమ ఇసుక రవాణను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ట్రాక్టర్ ఓనర్, పోలీసుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది

వివరాలు 7లో..

## చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

మండల వైద్యాధికారి ప్రియాంక

మండల వ్యాప్తంగా 5,848 చిన్నారులకు పల్స్ పోలియో

44 కేంద్రాల్లో విధులు నిర్వర్తించనున్న 88 మంది సిబ్బంది

మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ట్రాన్సిట్ పాయింట్

4లో..



## బండ్లగూడ జాగీర్‌లో 3,712 గజాల 2 పార్కు స్థలాలను కాపాడిన హైడ్రా

### - 30 కోట్ల విలువ చేసే పార్కు స్థలాలకు కబ్జా నుండి విముక్తి

రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో శనివారం రెండు పార్కులను హైడ్రా అధికారులు కాపాడారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ కాలనీలోని 2600 గజాల పార్కు స్థలాన్ని రక్షించింది. 1983లో 10 ఎకరాల విస్తీర్ణంలో 230 ప్లాట్లతో లే ఔట్ వేయగా.. ఇందులో 2600ల గజాల స్థలాన్ని పార్కుకోసం కేటాయించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ అధికారులు ఈ పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించి అభివృద్ధి చేయడానికి ప్రయత్నించగా, పక్కనే ల్యాండ్ ఉన్న వారు ఈ స్థలం తనదంటూ అడ్డుకోవడంతో ఆ పనులు ఆగిపోయాయి. పద్మశ్రీనగర్ కాలనీ నివాసితులు హైడ్రాకు

వివరాలు 6లో..



# అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 2500 మంది

### - కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 153 పూర్తి చేసుకుంది. 153 వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 2500 వేల మంది పాల్గొన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భవిత చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం లోని రామాలయం గురు ద్వార్ పరిధిలో భవిత చిల్డ్రన్ హాస్పిటల్ ఘనంగా ప్రారంభించబడినది ముఖ్య అతిథులుగా వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు అనంతరం భవిత యాజమాన్యం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగింది. భవిత హాస్పిటల్ డాక్టర్ రిత్విక్ రెడ్డి పెసరు మాట్లాడుతూ ఈ క్లినిక్ ద్వారా చిన్నారులకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే సంకల్పం లో భవిత చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభించామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మహాకాళి దేవస్థానం 25వ వార్షికోత్సవం



**సికింద్రాబాద్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయిన్ పల్లిలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాకాళి దేవస్థానం 25వ వార్షికోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం10గంటలకు హెూమం నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్థానిక కార్పొరేటర్ తనయుడు మల్లికార్జున యాదవ్,నాయకులు దండుగుల యాదగిరి పాల్గొన్నారు .అనంతరం సాయంత్రం అమ్మవారి పల్లకీ సేవ ఊరేగింపు విశేషంగా సాగింది. ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నార్ధన్,శివ,రాజు ,దానయ్య,శంకర్, సంజీవ,శ్రీనివాస్ ,అశోక్,నర్సింగ్,విజయ్,పెంటయ్య,సంతోష్, ఆలయ ప్రధాన అర్చకుడు కళ్యాణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అపోలో మెడికల్ కాలేజీ స్నాతకోత్సవం

### - విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో అండర్‌గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2019, పోస్ట్‌గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2021 విద్యార్థుల కోసం స్నాతకోత్సవం వేడుకను జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్న భవనం వెంకట్రాం ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి హాజరయ్యారు. విశిష్ట అతిథిగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పీవీ నందకుమార్ రెడ్డి విచ్చేశారు. వీరిద్దరూ ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్ డిగ్రీలను ప్రదానం చేశారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి విద్యార్థులను అభినందించారు. డీన్ డాక్టర్ కే మనోహర్, సీఓఓ అపర్ణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 34 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. 2012లో స్థాపించబడినప్పటి నుంచి అపోలో మెడికల్ కాలేజ్ నుంచి 700 మందికి పైగా విద్యార్థులు పట్టభద్రులయ్యారు. ఆలుమ్నీ విద్యార్థుల్లో 90 శాతం మంది దేశంలోని వివిధ మెడికల్ కాలేజీలలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు సాధించారు. సైకియాట్రి విభాగానికి చెందిన పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు డాక్టర్ అనుదీప్ సుబ్బారావు, డాక్టర్ జీ నవ్య రెడ్డి వరుసగా విశ్వవిద్యాలయ స్థాయిలో 3వ, 5వ ర్యాంకులు సాధించారు. పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఐదుగురుకు పైగా డీఎం, డీఎన్బీ, ఎంసీహెచ్ ప్రోగ్రామ్‌లలో సీట్లు సాధించారు. ప్రతిష్టాత్మక చైర్మన్ మెడల్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి గోల్డ్ మెడల్, డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ స్మారక గోల్డ్ మెడల్ (డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ స్మారకార్థం ఈ అవార్డు ఏర్పాటు చేశారు) ఉత్తమ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థి అవార్డు అఫ్రీన్ బేగమ్ కు ప్రదానం చేశారు. ఉత్తమ పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థి అవార్డు ప్రతిష్టాత్మక చైర్మన్ మెడల్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి గోల్డ్ మెడల్ సైకియాట్రి విభాగానికి చెందిన డాక్టర్ అనుదీప్ సుబ్బారావుకు ప్రదానం చేశారు.

# మంచి మనసున్న మహానీయుడు

**- అనాధలకు నిత్యవసర సరుకులు పంపిణీ**

**- అనాధలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది**

**_ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సమాజంలో కన్నవారిని కోల్పోయి, అయినవారి ఆదరణ లేక అనాధలుగా మారుతున్న చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శనివారం ఆయన తన తండ్రి కీర్తి శేషులు మామిడి రామయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్బీనగర్ లోని కొత్తపేటలో గల అనాధ విద్యార్థి గృహంలో విద్యార్థుల కోసం ఆయన తన తల్లిదండ్రుల పేరిట బియ్యం, మంచినూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,సమాజంలో తల్లిదండ్రులు లేక, అయిన వారి ఆదరణ లేక ఎంతోమంది పిల్లలు అనాధలుగా మారుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఉన్నప్పటికీ కొందరు పిల్లలను అనాధలను చేస్తున్నారని,ఇది సరైంది కాదని అన్నారు. సమాజం పట్ల సామాజిక సేవా దృక్పథం కలిగిన మార్గం రాజేష్ ఎన్నో ఏళ్లుగా అనాధ విద్యార్థుల కోసం ఆశ్రమం నడుపుతూ, ఎంతో మంది నిరుపేద అనాధ పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వారికి విద్యనందించి మంచి ప్రయోజకులను చేయడం అభినందనీయమని అన్నారు. తన తల్లిదండ్రులు కీ.శే మామిడి రామయ్య, రంగమ్మల పేరిట ఏర్పాటు చేసిన ఎంఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వారి వర్ధంతుల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో అనాధ పిల్లలు,వృద్దులు, నిరుపేదలకు సేవలు చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని, అందుకే ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, ఎల్బీ నగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండస్థాయి పోటీలు ఘనంగా ముగిసాయి

### పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన రాజేంద్రనగర్ శంకర్ రాథోడ్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల స్థాయి టోర్నమెంట్స్ విజేతలకు శనివారం బహుమతి ప్రధానోత్సవం పాల్గొన్న రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్, ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్,ఆదర్శ విద్యాలయ చైర్మన్ శ్రవణ్ కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, జోనల్ స్థాయి కార్యదర్శి గాంగ్య నాయక్ రాజేంద్రనగర్ మండల స్థాయి %ూ+ఖీ% స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలురు,బాలికలు, అండర్ 17 బాలురు,బాలికలు టోర్నమెంట్స్ తేది 9,10,11 అక్టోబర్ 2025 మూడు రోజులపాటు వాలీబాల్, కబడ్డీ,ఖో ఖో జిల్లా పరిషత్ హై స్కూల్ శివరాంపల్లి పాఠశాలలో నిర్వయించడం జరిగింది. ఇట్టి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్స్ మొత్తం 210 టీంలు వివిధ క్రీడాలలో పాల్గొనన్నారు. క్రీడలలో పాల్గొని బెస్ట్ ప్రతిభ కనబరచిన విద్యార్థులను జోనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. జోనల్ స్థాయి పోటీలు ఆదివారం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ శివరాంపల్లి లో జరుగుతాయని జోనల్ కార్యదర్శి గాంగ్య నాయక్ తెలిపారు. ఇట్టి ముగింపు కార్యక్రమానికి మండలం లో ని వివిధ సంఘాల నాయకులు పిఆర్టియూ అధ్యక్షులు కడుమూరి సుదర్శన్,డస్టియూ అధ్యక్షులు కామిశెట్టి వెంకటయ్య,యూటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి, ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు జనా ర్దన చారీ, పిడి లు జ్యోతి,రంగా రెడ్డి,బాల స్వామి రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగర్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి 10 లక్షలు ఇవ్వాలని ఇంటి యజమానికి బెదిరింపులు

**మాజీ డిప్యూటీ మేయర్ సమక్షంలో 5 లక్షలకు కుదిరిన డీల్**
**4 లక్షల లంచం మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డికి ఇంటి యజమాని అందజేత**
**అయినా వేధింపులు ఆగకపోవడంతో నార్సింగి పోలీస్ స్టేషన్లో మాజీ కార్పొరేటర్ పై ఇంటి యజమాని ఫిర్యాదు**
**మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి- ఇంటి యజమాని నానాజీ**








**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ఓ మాజీ కార్పొరేటర్ ఓ ఓ వ్యక్తి సొంతంగా ఇల్లు నిర్మాణం చేస్తుంటే పది లక్షల నుంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిత్యం వేధింపులకు గురి చేస్తున్న ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇంటి యజమాని బాధితుడు నానాజీ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామం వద్ద 100 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి నిర్మాణం సక్రమంగా జరగాలంటే తనకు పది లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని ఇంటి యజమాని నానాజీని వేధించడం మొదలుపెట్టాడు. అయితే మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి వేధిస్తున్నాడని తనకు తెలిసిన వ్యక్తులకు తెలియజేయగా మాజీ డిప్యూటీ మేయర్ వద్దకు వెళ్లారు. మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి సమక్షంలో మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డిని పిలిచి 5 లక్షలకు డీల్ కుదురుచ్చారు. అయితే ఇంటి యజమాని నానాజీ మాత్రం నేను 5 లక్షలు ఇవ్వలేనని, 4 లక్షలు ఇస్తానని, 4 లక్షల రూపాయలు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డికి ఇచ్చారు. అయినా శ్రీనాథ్ రెడ్డి వేధింపులు ఆగలేదు తనకు 10 లక్షలు ఇస్తేనే నీ ఇంటి నిర్మాణం జరుగుతుందని లేకుంటే ఇంటి నిర్మాణం ఎలా చేస్తావో చూస్తానని బెదిరించాడు. మాజీ కార్పొరేటర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసి తన ఇంటి వద్ద సామాగ్రిని కూడా తీసుకొని మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి తన సోంత కారులో వేసుకొని వెళ్లిపోయాడు. ఇలా నిత్యం వేదించడంతో వేణిపూలు తట్టుకోలేక శనివారం నార్సింగి పోలీస్ స్టేషన్లో మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు ఇంటి యజమాని నానాజీ తెలిపారు. తన ఇంటికి ముందే జీ ప్లస్ టు అనుమతి ఉందని, దాన్ని డిమాలేషన్ చేసుకుని మళ్లీ నూతనంగా కడుతున్నామనా న్నరు. ఇలా వేధింపులు తట్టుకోలేక ఫిర్యాదు చేయడం జరిగిందని మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ నగర్ బస్తీ అభివృద్ధికి శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ అండ



**-మూసాపేట డివిజన్‌లో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి పర్యటన, పలు అభివృద్ధి పనులకు హామీ**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శనివారం మూసాపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో పర్యటించారు. బస్తీ వాసుల ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను ప్రజల నుండి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి బస్తీలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించి, పెయింటింగ్ వేయించాలని, అలాగే బస్తీ యువత కోసం జిమ్ సామాగ్రిని ఏర్పాటు చేయించాలని అక్కడికక్కడే తన సిబ్బందిని పురమాయించారు. ఈ అభివృద్ధి పనులన్నింటినీ తన తాత పేరిట స్థాపించిన శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు శేరి సతీష్ రెడ్డి ప్రకటించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన బస్తీ ప్రజలకు భరోసా ఇచ్చారు. సతీష్ రెడ్డి ఈ నిర్ణయంతో అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకల్, మూసాపేట్ సీనియర్



నాయకుడు మహమ్మద్ జున్ను పాషా, లాయర్ రఘుపతి రెడ్డి, అశోక్ ముదిరాజ్, కిట్టు, జెర్రిపాటి రాజు, అల్లాపూర్ మొయిజ్, గుడ్ సెట్ రోడ్ సతీష్, కే.నర్సింగ్ రావు, కే.నిఖిల్, బి.శివ,పెరుమాండ్ల టీంకు జె.సాయి, కే.సాయిబి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్లినిక్ ప్రారంభం

**ఘట్ కేసర్. అక్టోబర్ 11(ప్రజా జ్యోతి )**పిర్యాది గూడ లో నూతన శిల్పాస్ ఎల్ వి పి క్లినిక్ ప్రారంభమయింది, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే తోటకూర వజ్రష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అమర్ సింగ్ లు హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతాన భాగ్యం కోసం ఎదురు చూసే కుటుంబాలకు భరోసా ఇస్తూ, క్లినిక్ కేవలం వైద్య సేవలతో పాటు మహిళలు ఆరోగ్యం గా ఉండేందుకు చికిత్సలు అందజేస్తుందన్నారు,

# పాలనలో పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం

**-మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్**





**శామీర్ పేట్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి)**సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శక పాలన కోసం ఈ చట్టం తీసుకురావటం జరిగిందని అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయము నుండి ఏదైనా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాచారం కావాలంటే 10 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వగలరని గడువు లోగా ఇవ్వనిచో మొదటి అప్పీలేట్ అథారిటీ కి దరఖాస్తు చేయాలని మొదటి అప్పీలేట్ అథారిటీ సమాచారం ఇస్తారని ఈ గడువు ముగిసినచో రాష్ట్ర సమాచార కమిషన్ లో అప్పీల్ కి వెళ్ళవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, బిల్ కలెక్టర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్స్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభం

**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్ నియామకం**



**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభించింది. ఈ మేరకు పార్టీ అధినాయకత్వం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్ ను నియమించింది. అంజలి అధ్యక్షతన శనివారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌లి హాజరయ్యారు. ఆశావహుల నుంచి అంజలి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల సీనియారిటీ, సిన్సియారిటీ నిజాయితీ మేరకు అర్హులైన వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా నాయకులతోను ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

## మైనంపల్లిని కలిసిన ఎంసీ పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి)** మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నికైన దోసకాయల వెంకటేష్ శనివారంమాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి బిక్షపతి, మాజీ సర్పంచ్ బట్ట బాల నరసింహ,నల్ల బలవంత రెడ్డి,నల్ల ప్రభాకర్ రెడ్డి,వెంకటగిరి ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

**మండల వైద్యాధికారి ప్రియాంక**

**మండల వ్యాప్తంగా 5,848 చిన్నారులకు పల్స్ పోలియో**

**44 కేంద్రాల్లో విధులు నిర్వర్తించనున్న 88 మంది సిబ్బంది**

**మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ట్రాన్సిట్ పాయింట్**



**యాచారం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** నేటి పల్స్ పోలియోను చిన్నారుల తల్లిదండ్రులంతా వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి ప్రియాంక శనివారం చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్వాడి, ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 5,848 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. ఇందుకోసం 44 కేంద్రాలలో అంగన్వాడి, ఆరోగ్య సిబ్బంది, సూపర్వైజర్లు, మొత్తం 88 మంది, ఇతర వైద్యాధికారులు విధులు నిర్వర్తించన ున్నట్లు చెప్పారు. ఒక ప్రాంతం ఇతర ప్రాంతాలకు వెళ్లే చిన్నారుల కోసం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ట్రాన్సిట్ పాయింట్ ను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. ఈనెల 13, 14న ఇంటింటా తిరిగి మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారని చెప్పారు. ఇటుక బట్టీలు, క్రషర్ మిషన్లు, పౌల్ట్రీల వద్ద చుక్కలు వేసుకోవడానికి అందుబాటులో లేని ఇతర అన్ని ప్రాంతాలలో మొబైల్ టీం ద్వారా చుక్కలు వేయనున్నట్లు చెప్పారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమం లైవ్ లో పాల్గొన్న అధికారులు,రైతులు



**శామీర్ పేట్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి)** మూడు చింతలపల్లి రైతువేదిక లో శనివారం కేంద్ర ప్రభుత్వ పథకాల పైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమం లైవ్ లో నిర్వహించడం జరిగింది. పి ఎం ధన్ ధన్య క్రిషి యోజన, మిషన్ ఫర్ ఆత్మ నిర్భర్త ఇన్ పల్సెస్, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, అనిమల్ హస్బెండరీ, ఫిషరీస్, ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ వంటి పథకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ ఏడిఏ వెంకట్రామ్ రెడ్డి, జిల్లా ఉద్యాన వన అధికారి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని అన్ని మండల వ్యవసాయ అధికారులు, ఉద్యన వన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింపజేస్తుంది

### - కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తుందని కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి శ్రీ కృష్ణ క్రికెట్ గ్రౌండ్ లో వీఎంఆర్ కాపు ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఏడిద అశోక్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్ఛార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా క్రికెట్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రేమ కుమార్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రేమ కుమార్ స్వయంగా మైదానంలోకి ప్రవేశించి ఆటగాళ్లతో కలిసి క్రికెట్ ఆడి, యువతకు ఉత్సాహం కలిగించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు,



ఆళ్ల నరేందర్, నూకల మల్లేశ్వరరావు, పాలంకి రామకృష్ణ, సాయిని మహేష్, కర్రీ లక్ష్మణ్ నాయుడు, గంధం నాని, పి.ప్రసాద్, యాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్లు సరదాగా..సందడిగా



**శామీర్ పేట్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి)** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) సిటీ బ్రాంచ్-14 ఉద్యోగులు, ఏజెంట్లు సరదాగా సందడిగా కాలక్షేపం చేశారు. శనివారం మండల కేంద్రం శామీర్పేటలోని దుప్పుల పార్కులో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. చత్రి దూండో, మ్యూజికల్ చైర్, అవును కాదు ఆపోజిట్, గ్లాసు పట్టుకోండి, తంబోలా లాంటి ఆటలతో కుటుంబ సభ్యులతో కలిసి కాలక్షేపం చేశారు. చిన్నారులు భరతనాట్యం పాటలతో అందరిని అలరించారు. పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మధ్యాహ్నం రుచికరమైన భోజనాలతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత తీరికలేని జీవితంలో ఒకరోజు తోటి వారితో కలిసి ఇలా హాయిగా గడపడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని పెంపొందించి మరింతగా కష్టపడేందుకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, ఏబిఎం మాధవ్, ఎస్ఓబిఎం గిరీష్ రాజ్, సీనియర్ ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడల్లోను సైతం ప్రతిభను కనబరచాలి

**కొంగరి లింగం**

**జోనల్ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు సన్మానం**

**వాలీబాల్ లో అండర్ 14 విభాగంలో రెండవ స్థానం**

**క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న టీచర్లకు కృతజ్ఞతలు**

**చదువుల్లో క్రీడల్లో ముందుండడం హర్షణీయం**

**యాచారం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** వాలీబాల్ లో సత్తా చాటిన నందివనపర్తి జడ్పీ హై స్కూల్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. జోనల్ స్థాయి క్రీడల్లో వాలీబాల్ లో అండర్ 14 విభాగంలో విద్యార్థులు రెండవ స్థానం సాధించారు. గ్రామానికి చెందిన కొంగరి లింగం ఆధ్వర్యంలో టీచర్లతో కలిసి విజేతలైన విద్యార్థులను, పిఈటి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం లింగం మాట్లాడారు. ఇలాగే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పాఠశాలకు గ్రామానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఇదే క్రీడా స్ఫూర్తితో జిల్లా స్థాయిలో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి రాణించాలన్నారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న టీచర్లకు కృతజ్ఞతలు




తెలుపుతున్నామని అన్నారు. జోనల్ స్థాయిలో 46 టీంలు తలపడగా పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండవ స్థానం సాధించడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల విద్యార్థులు నాటి నుంచి నేటి వరకు చదువుల్లోనూ, క్రీడల్లోనూ ముందు ఉండడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో టీచర్లు కిషన్ నాయక్, వెంకటేశ్వర్లు, పిఈటీ శ్రీనివాస్, రమేష్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**శామీర్ పేట్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి)** బాలల హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అనీ అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.అనిత, జాతీయ సేవా పథకం వాలంటీర్లు ఆధ్వర్యంలోశనివారం మజీద్పూర్ గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ మూడో రోజు ఆరోగ్య శిబిరం,బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కె. చంద్ర శేఖర్ ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలు యువతలో సేవా భావాన్ని పెంపొందించి, సమాజ అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. ఆర్విఎం మెడికల్ ఇన్స్టిట్యూట్ వైద్యులు,సిబ్బంది స్థానికులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అనంతరం బాలికా దినోత్సవంను పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి బాలికల విద్య ప్రాముఖ్యత, సమాన హక్కులు, భవిష్యత్తులో వారి పాత్ర విషయాలను వారికి వివరించారు.



# పిజెటిఎయు లోని బొటానికల్ గార్డెన్ కు కొత్త కళ

**- పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** పిజెటిఎయు లోని బొటానికల్ గార్డెన్ కు కొత్త కళ వచ్చిందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్లోని సుమారు 46 ఎకరాలలో నెలకొల్పిన బొటానికల్ గార్డెన్ గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంగా మారింది. గత 50 సంవత్సరాల క్రితం విశ్వవిద్యాలయంలో స్థాపించిన బొటానికల్ గార్డెన్ ఒకానొక సందర్భంలో ఎన్నో ప్రముఖ చలన చిత్రాలు తీయడానికి ఉపయోగపడింది. అంతేకాకుండా, ప్రముఖ నటులైన కమలహాసన్, సావిత్రి, వాణిశ్రీ,విజయశాంతి తదితరులు వివిధ చలనచిత్రాల షూటింగ్లలో పాల్గొన్న ఘనత ఈ బొటానికల్ గార్డెన్ కు ఉంది. అదే విధంగా, ఎంతోమంది పీజీ మరియు పీహెచ్డీ విద్యార్థులు, మా శాస్త్రవేత్తలు ఎన్నో రకాలైన పరిశోధనలు చేయటానికి నిలయమైనది. అలాంటి చరిత్ర గల బొటానికల్ గార్డెన్ గత 15 నుంచి 20 సంవత్సరాల నుండి పూర్తి నిర్లక్ష్యానికి గురై మూసివేయబడి సందర్శకులకు, విద్యార్థులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని గుర్తించిన ప్రస్తుత యూనివర్సిటీ యజమాన్యం గత సంవత్సర కాలం నుండి బొటానికల్ గార్డెన్ యొక్క పూర్వ



వైభవాన్ని పునరుద్ధరించడానికి నడుం బిగించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7, 2025న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ బొటానికల్ గార్డెన్ నుండే వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే రోజు సుమారు మూడు ఎకరాలలో హెచ్ఎండిఏ సహకారంతో 1500 వివిధ రకాలైన అటవీ జాతి మొక్కలను నాటడం జరిగింది. దీనికి కొనసాగింపుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రముఖ పర్యావరణ పరిరక్షణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నిర్మాణ్ తో పాటు, వివిధ కార్పొరేట్ సంస్థల సిఎస్సార్ గ్రాంట్ల సహకారంతో ఈ విశ్వవిద్యాలయంలోని బొటానికల్ గార్డెన్ తో పాటు ఇతర ఖాళీ ప్రదేశాలలో కూడా అటవీ మరియు సాంప్రదాయేతర పండ్ల మొక్కలను నాటించే కార్యక్రమం విస్తృతంగా చేపట్టింది.దీనిలో భాగంగా శనివారం పిజెటిఎయు లోని బొటానికల్ గార్డెన్లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ అయిన ఆర్సిజియం సహకారంతో నిర్మాణ్ సంస్థ మరియు విశ్వవిద్యాలయం వివిధ ఔషధ మొక్కల వనం ఏర్పాటు లో భాగంగా 10,000 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి తో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, వర్సిటీ ఉన్నతాధికారులు, ఆగ్రో ఫారెస్ట్రీ విభాగాధిపతి మరియు ఆర్సిజియం ప్రతినిధులు మనిదీప, సుజిత, మరియు నిర్మాణ్ సంస్థ నుండి మయూర్, తిరుపతి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం సిబ్బంది, విద్యార్థులు, ఆర్సిజియం వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# బీసీలకు మరోసారి అన్యాయం చేశారు

**మొయినాబాద్ :అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి )** అన్ని రాజకీయ పార్టీలు కలిసి బీసీ రిజర్వేషన్లపై ఏకాభిప్రాయానికి రానందువలనే హైకోర్టు స్టే విధించిందని అన్ని రాజకీయ పార్టీలను బీసీలు క్షమించరని యెన్కెపల్లి బిజెపి యువ నాయకుడు మహేష్ బాబు ముదిరాజ్ ధీమ వ్యక్తం చేశారు,మొయినాబాద్ లోని మహేష్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన విధంగా శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారు, గవర్నర్ బిల్లుకు ఎందుకు ఆమోదించలేదో గవర్నర్ పై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని ప్రశ్నిస్తున్నాం, జనాభా లెక్కలు తీసిన తరువాత 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అగ్రవర్ణాలు అడ్డు రావడం దురదృష్టకరం అన్నారు, అగ్రవర్ణాలలో పేదలకు ఈ డబ్ల్యూఎస్ క్రింద 2 శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారన్నారు, స్వసంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా ఈ దేశంలో బీసీలు స్థానిక సంస్థలు కూడా పరిపాలన చేయకూడదా అని ప్రశ్నిస్తున్నామన్నారు, చట్టాల సభలో బీసీలకు రిజర్వేషన్లు లేవు అన్నారు, ఈ దేశంలో సంపద వ్యాపారం పారిశ్రామిక రంగం, రాజకీయ పదవులు అన్ని అగ్రవర్ణ చేతిలో ఉన్న బీసీలు ఈనాడు వ్యతిరేకించ లేదన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జనాభా లెక్కలు తీసిన తరువాత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో నెంబర్ 9 విడుదల చేస్తే దానిని అగ్రవర్ణాలు ఎందుకు



అడ్డుకుంటున్నాయని ప్రశ్నిస్తున్నామన్నారు, ఈ దేశంలో సంపద సృష్టించేది, కష్టపడేది, అందరికీ సహాయం చేసేది బడుగు బలహీన వర్గాలేనని గుర్తించుకోవాల్సింది, బీసీలకు నయావంచన చేసిన అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికలలో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు, బిజెపి యువ నాయకుడు మహేష్ బాబు తెలియజేశారు,

## ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ చొరవతో తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్11(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర హోటల్ వద్ద ఒక బాలుడు ఏడుస్తూ స్థానికులకు కనిపించడం జరిగింది.ఈ విషయాన్ని వారు హయత్ నగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పెద్ద మనసుతో ఆ బాలుడిని చేరదీసి సోషల్ మీడియా ద్వారా ఆ బాలుడు యొక్క తల్లిదండ్రులకు బంధువులకు బాలుడు విషయం తెలిసేలా వైరల్ చేశారు. ఆయన చూపిన చొరవకు ఫలితంగా బాలుడి తల్లిదండ్రులు విషయం తెలుసుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించి పిల్లలను కంటికి రెప్పలాగా జాగ్రత్తగా చూసుకోవాలంటూ వారికి హితవు పలికారు. తమ బాలుడు ఎక్కడికి వెళ్లాడో తెలియక భయాందోళనకు గురైన తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ చొరవతో తమ బాలుడిని అప్పగించడంతో బాలుడు తల్లిదండ్రులు ఉబ్బి తబ్బిబ్బయ్యారు.ఆయనకు మనసారా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందంతో అక్కడి నుండి వెళ్లిపోయారు. తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించడం పట్ల ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ పై సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



## హయత్‌నగర్ గ్రామంలో ఘనంగా బొడ్రాయి (నాభి-శిలా)ప్రతిష్టాపన దాన్యాధివాస కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్11(ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ బొడ్రాయి (నాభిశిలా) ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా దాన్యాధివాస కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం మాట్లాడుతూ బొడ్రాయి మహోత్సవం హయత్‌నగర్ గ్రామానికి ఒక ఆధ్యాత్మిక పండుగ వలె మారిందని,ఈ సంప్రదాయం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.భక్తులు విశేషంగా పాల్గొనడం ఆనందదాయకమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శిల్పారామములో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** మదఃపూర్ శిల్పారామములో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శిల్పారామం, పరిచయ ఆర్ట్స్ ఫౌండేషన్,గురు కళామండల్ గంగానీ ఫౌండేషన్ వారు సంయుక్త నిర్వహణ లో "కళా యాత్ర" మ్యూజిక్,డాన్స్ ఫెస్టివల్ ని నిర్వహించడం జరిగింది,జయవంత్ నాయుడు హవాయియన్ స్లయిడ్ గిటార్, ఫతేహ్ సింగ్ గంగానీ లయ యాత్ర తబలా జుగల్బందీ కార్యక్రమం జరిగింది.ఆర్తి శంకర్ శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శన ఇచ్చారు.తుమ్మేటి, భజన, తీన్తాల్ ,గురు వందన అంశాలను సన్నిధి, శ్రేయసి, ప్రియన్షి,తన్వి,దీత్య,దియా,అలియా,ఇషితా, మోనికా, పూర్వి, నిశిత నటాషా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు .

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి కి ఆహ్వానం

**శామీర్ పేట్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం,ఆలయం 8వ వార్షికోత్సవ వేడుకకు హాజరుకావాలని శనివారం మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి ఆయన నివాసంలో కలిసి గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బండ్లగూడ జాగీర్‌లో 3,712 గజాల 2 పార్కు స్థలాలను కాపాడిన హైడ్రా

## - 30 కోట్ల విలువ చేసే పార్కు స్థలాలకు కబ్జా నుండి విముక్తి






**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో శనివారం రెండు పార్కులను హైడ్రా అధికారులు కాపాడారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ కాలనీలోని 2600 గజాల పార్కు స్థలాన్ని రక్షించింది. 1983లో 10 ఎకరాల విస్తీర్ణంలో 230 ప్లాట్లతో లే ఔట్ వేయగా.. ఇందులో 2600ల గజాల స్థలాన్ని పార్కుకోసం కేటాయించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ అధికారులు ఈ పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించి అభివృద్ధి చేయడానికి ప్రయత్నించగా, పక్కనే ల్యాండ్ ఉన్న వారు ఈ స్థలం తనదంటూ అడ్డుకోవడంతో ఆ పనులు ఆగిపోయాయి. పద్మశ్రీనగర్ కాలనీ నివాసితులు హైడ్రాకు ఇదే విషయాన్ని ఫిర్యాదు చేయగా.. స్థానికి రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్కుకు కేటాయించిన స్థలంగా హైడ్రా అధికారులు నిర్ధారించుకున్నారు. శనివారం పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. ఈ కాలనీకి ఆనుకుని ఉన్న పీఎన్‌టీ కానలీలోని డి బ్లాక్‌లో మరో 1112 గజాల పార్కు స్థలానికి కబ్జాల చెర నుంచి శనివారం విముక్తి కల్పించింది. ఇలా మొత్తం 3712 గజాల పార్కు స్థలాలను కాపాడి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసి బోర్డులు ఏర్పాటు చేశారు. హైడ్రా అధికారులు దాదాపు 30 కోట్ల విలువచేసే రెండు పార్కు స్థలాలను కబ్జా నుండి విముక్తి కల్పించారు.గత కొన్ని సంవత్సరాలుగా పార్కు స్థలాలు కబ్జాలో ఉండడంతో ఈరోజు హైడ్రాధికారులు కాపాడినందుకు స్థానికులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.





# ది రాప్టర్స్’ జట్టుకు కో- ఓనర్గా తరుణ్ భాస్కర్ దాస్యం




**జూబ్లీహిల్స్,అక్టోబర్11(ప్రజాజ్యోతి) :** ప్రముఖ ఫిల్మ్ మేకర్, నటుడు తరుణ్ భాస్కర్ దాస్యం దేశంలోనే మొట్ట మొదటి ప్రొఫె షనల్ హైపర్–లోకల్ హైదరాబాద్ పికిల్ బాల్ లీగ్ లోని ఎనిమిది ఫ్రాం చైజీలలో ఒకటైన ‘ది రాప్టర్స్’ జట్టుకు కో–ఓనర్గా చేరారు. ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ కో–ఫౌండర్లు కౌశిక్ మానేపల్లి, దివ్య ప్రియాంక రెడ్డిలతో కలిసి ఆయన ఈ యాజమాన్య బృందంలో పాలుపంచుకున్నారు. అక్టోబర్ 10న హైదరాబాద్లో అధికారికంగా ప్రారంభమవుతున్న ఈ లీగ్ లో భాగం కావడం పట్ల తరుణ్ భాస్కర్ ఆనందం వ్యక్తం చేశారు.’ది రాప్టర్స్’లో ఉన్న ఉత్సాహం, పట్టుదల తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. కౌశిక్ మానేపల్లి,తరుణ్ మాట్లాడుతూ సృజనాత్మకత జట్టుకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. దివ్య ప్రియాంక రెడ్డి మాట్లాడుతూ ఆధునిక క్రీడలకు కొత్త అర్థం చెబుతున్న ఈ లీగ్లో భాగం కావడం గర్వకారణమని చెప్పారు. ఈ లీగ్ అక్టోబర్ 10 నుంచి డిసెంబర్ 13, 2025 వరకు రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి శు క్రవారం రాత్రి హైదరాబాద్లోని వివిధ ప్రాంతాలలో మ్యాచ్లను నిర్వహించనున్నారని వెల్లడించారు.

# యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావొచ్చని తెలిపారు.

# ఎఐసిసి పరిశీలకునికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**సికింద్రాబాద్ అక్టోబర్ 11(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికలో భాగంగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని నియామకం కోసం ఎఐసిసి పరిశీలకులుగా హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మాజీ రోడ్డు రవాణా,గ్రామీణాభివృద్ధి,పంచాయితీరాజ్ శాఖల మంత్రి, రాజస్థాన్ శాసనసభ మాజీ స్పీకర్ సిపి జోషి,టిపిసిసి పరిశీలకులు ,నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డిలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ తో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులందరు కలిసికట్టుగా పనిచేయాలని,అంతేకాకుండా సికింద్రాబాద్ జిల్లాను కాంగ్రెస్ పార్టీకి కంచుకోట గా నిలిపేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎఐసిసి పరిశీలకులు నాయకులకు సూచించారు.

# ఈ స్టాక్ బ్రోకింగ్ కు మర్చంట్ బ్యాంకర్ లా హెరీదా

PESB Your trust is our capital Pune E-Stock Broking Limited

**సోమాజిగూడ,అక్టోబర్11(ప్రజాజ్యోతి) :** ఈ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ కు కార్పొరేట్ బ్రోకింగ్ హౌస్, మర్చంట్ బ్యాంకర్గా హెరీదా లభించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందుకు సెబీ ఆమోదం పొందినట్లు తెలిపారు. కంపెనీ ఇప్పుడు రిజిస్ట్రేషన్ నంబర్ ఐఎన్ఎం000013323తో సెబీ రిజిస్టర్డ్ మర్చంట్ బ్యాంకర్గా మారిందని వెల్లడించారు. ఇటీవల కంపెనీ బోర్డు వివిధ ప్రమోటర్, నాన్ ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన 20,00,000 కన్వర్టిబుల్ వారెంట్ల కేటాయింపును కూడా ఆమోదించిందని వివరించారు. ఆర్థిక సంవత్సరం 25 (కాన్స్) తో ముగిసిన పూర్తి సంవత్సరానికి, కంపెనీ మొత్తం ఆదాయం రూ. 7664.38 లక్షలుగా నివేదించగా, దాని పీబీటీ 49.17 శాతం పెరిగి రూ.249292 లక్షలకు చేరిందన్నారు.పీఏటీ 51.58శాతం పెరిగి రూ.1918.50 లక్షలకు చేరుకుందన్నారు. ఈ–స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతికత, సమగ్ర మార్కెట్ పరిశోధనను ఉపయోగించి క్లయింట్లకు వారి పెట్టుబడి లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి అంకితం చేయబడిందని తెలిపారు.

# సోషల్ గేమింగ్లో జిడిఎఐ పాలసీ సెక్రటేరియట్ ఏర్పాటు

**ఖైరతాబాద్,అక్టోబర్11(ప్రజాజ్యోతి) :** దేశంలో వీడియో గేమ్స్ ఉండస్ట్రీ ప్రమోషన్, అభివృద్ధి కోసం గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జిడిఎఐ) ఆధ్వర్యంలో పాలసీ సెక్రటేరియట్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది వీడియో గేమ్స్ పరిశ్రమతో ప్రభుత్వ సంస్థల మధ్య నిర్మాణాత్మక అనుసంధానానికి మద్దతును అందించనుందని ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ ఎన్సీఆర్ ఏర్పాటు చేయబడిన ఈ పాలసీ సెక్రటేరియట్, వీడియో గేమ్ల పరిశ్రమకు మార్గదర్శక పాత్ర పోషిస్తుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుందని జిడిఎఐ ఛైర్పర్సన్ శ్రీధర్ ముప్పిడి తెలిపారు.

GDAI GAME DEVELOPER ASSOCIATION OF INDIA

# అక్రమ ఇసుక రవాణా మాఫియా తెగింపు

## పోలీసులపైకే ట్రాక్టర్ ఎక్కించే యత్నం!

## రాజకీయ ఒత్తిడిలో పోలీసులు

## ఖాకి కె రక్షణ కరువు

## బషీరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత,



**బషీరాబాద్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో అక్రమ ఇసుక రవాణా మాఫియా పరాకాష్ఠకు చేరుకుంది. తమ అక్రమ దందాకు అడ్డుగా నిలిచిన పోలీసులపైకే ఇసుక ట్రాక్టర్‌ను ఎక్కించేందుకు డ్రైవర్ తెగబడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**అడ్డొస్తే గుద్దుడే అన్నట్టు...**
అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను బషీరాబాద్ మండలం ఎక్మాయి వాగు నుండి దామర్ చెడ్ గ్రామానికి అక్రమ ఇసుక రవాణను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ట్రాక్టర్ ఓనర్, పోలీసుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఆగ్రహించిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ ఏకంగా పోలీసులపైకే ట్రాక్టర్‌ను దూకించేందుకు ప్రయత్నించడం స్థానిక ప్రజలు, పోలీసులను దిగ్భ్రాంతికి గురి చేసింది. పోలీసుల అదృష్టం బాగుండి పెను ప్రమాదం తప్పింది.పోలీసులపై దాడికి ప్రయత్నించిన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. దింతో పోలీసులు అతన్ని వివరాలు సేకరించడం జరిగింది, మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే,ఈ కేసు నుంచి ఇసుక రవాణా చేసి పోలీసులపై దాడికి దిగిన వ్యక్తి ని తప్పించేందుకు స్థానిక రాజకీయ నాయకులు తెరవెనుక ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

అక్రమ ఇసుక మాఫియాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయనడానికి ఈ సంఘటనే నిదర్శనం.బషీరాబాద్ ఘటన కేవలం ఇసుక దందాకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, చట్టాన్ని అమలు చేసే పోలీసులకే రక్షణ లేని పరిస్థితిని,మాఫియా పెరిగిపోతున్న తీరును స్పష్టం చేస్తోంది. ఇటువంటి అక్రమ రవాణాను అరికట్టి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ విషయంలో రాజకీయ జోక్యాన్ని తిప్పికొట్టి, నిందితుడిని, అతని వెనుక ఉన్న అక్రమార్కులను శిక్షించకుంటే, ఇసుక మాఫియా ఆగడాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ చవాన్ బాలకృష్ణ, ట్రాక్టర్ ఓనర్ జముల నాయక్ తాండకు చెందిన చావన్ శ్రీను తండ్రి సేవ్య నాయక్ వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు.

# జిల్లా స్థాయి సెటిల్ బ్యాట్మెంటన్ లో సత్తా చాటిన తాండూర్ క్రీడాకారులు

## -అభినందించిన సెయింట్ మార్క్స్ పాఠశాల ప్రిన్సిపల్ ఆరోగ్య రెడ్డి

## -తాండూరు మాజీ ఎంపీపీ శరణు బసప్ప



**తాండూరు అక్టోబర్ 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పరిగి లో జరిగిన 69వ ( ఎస్ జి ఎఫ్ ) శటిల్ బాడ్మింటన్ క్రీడాపోటీలలో తాండూర్ సేంట్ మార్క్స్ స్కూల్ ప్రాంగణంలోని బాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. రెండు రోజుల పాటు జరిగిన పోటీలో భాగంగా అండర్ 14 బాలుర విభాగంలో సాయి ప్రతీక్, అర్జున్ గౌడ్ డబుల్స్ లో మొదటి బహుమతి సాధించారు. అదేవిదంగా సింగిల్స్ విభాగంలో సాయి ప్రతీక్ అనే క్రీడాకారుడు మొదటి బహుమతి సాధించగా, అర్జున్ గౌడ్ రెండవ బహుమతి సాధించారు. అలాగే బాలికల విభాగంలో సందర్శిని,దీక్ష లు రెండవ బహుమతి సొంతం చేసుకున్నారు. అదేవిదంగా అండర్ 17 బాలుర విభాగంలో మణికంఠ, చరణ్ లిద్దరూ జోడీలో రెండవ బహుమతి సాధించినట్లు అకాడమీ నిర్వాహకులు వెల్లడించారు. అదేవిదంగా బాలికల విభాగంలో నందిని, మేరీ జోన్స్ లు రెండవ బహుమతి సాధించడం జరిగిందని చెప్పారు. ఇదే స్పూర్తితో రాష్ట్రాస్తాయిలో జరిగే పోటీలలో కూడ వికారాబాద్ జిల్లా తరపున పాల్గొనడం జరుగుతుందని వెల్లడించారు. దీంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోగ్య రెడ్డి, తాండూరు మాజీ ఎంపీపీ శరణు బసప్ప, అదేవిదంగా పి ఈ టి శరణ్ కుమార్, కోచ్ రాములు, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో రాణించడం కోసం ఇదే స్పూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, పీఈటీలు కోచులు పాల్గొన్నారు,



## మహాత్మ గాంధీ శాంతి అవార్డు-25కు కాకి నరసింహ ముదిరాజ్ ఎంపిక

**హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరఖాన్ పెట్ కు చెందిన కాకి నరసింహ ముదిరాజ్ కు ఈ ఏడాది మాత్మగాంధీ శాంతి అవార్డు-25 ఎంపిక చేసినట్టు సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బత్తుల హేమంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న అబిడ్స్ బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తారని అన్నారు.



## ఆర్ఎస్ఎస్ శతాబ్ది పథ సంచలన్

# కార్యకర్తలపై పూల వర్షం

**- తాండూరులో ఆహ్లాదకరంగా కొనసాగిన యాత్ర**





**తాండూరు అక్టోబర్ 11 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఆర్ఎస్ఎస్(స్వయం సేవక్ సంఘ్) పథ సంచలన్ కార్యక్రమంలో భాగంగా శతాబ్ది ఉత్సవాలు శాంతియుతంగా జరిగాయి. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూరులో భారీ ఎత్తున తరలివచ్చిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో శతాబ్ది ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఇట్టి శతాబ్ది ఉత్సావాలను పురస్కరించుకుని శనివారం రోజు తాండూరు పట్టణంలో ప్రత్యేకతను పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యాత్ర తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి సాగిన పథ సంచలన్ ప్రత్యేక వాహనంలో భారత మాత చిత్రపటంతో పాటు డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలకు పూల వర్షం కురిపిస్తూ యాత్ర కొనసాగింది.ఊరేగింపు ముందు కరసేవకులు సంప్రదాదాయ బద్దంగా ముందుకు సాగారు, ప్రధాన వీధుల్లో కరసేవకుల ర్యాలీని తిలకించేందుకు పట్టణవాసులు భారీగా తరలివచ్చారు. ఈ యాత్ర కొనసాగుతుండగా పలువురు పూల వర్షం కురిపించారు. ఆర్ఎస్ఎస్ పథసంచలన్ లో దేశభక్తిని కళ్లకు కట్టినట్లు కరసేవలు, ప్రముఖులు చూపించారు. ఈ యాత్రలో భారత మాత కి జై అనే నినాదాలు జోరుగా వినిపించాయి.

## బన్సీలాల్ పేట కురుమ స్మశానం వాటికను కాపాడుతాం

### రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం



**సికింద్రాబాద్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)** బన్సీలాల్ పేటలో ఉన్న కురుమల స్మశానం వాటిక స్థలాన్ని కాపాడటానికి రాష్ట్ర కురుమ సంఘం నేతలు ముందుకు వచ్చారు.సుమారు1965గజాల విలువైన ఈ స్మశానం స్థలం పూర్వం నుండి కురుమ సమాజానికి చెందిన వాడుకలో ఉండేదని,అయితే ఇటీవల కాలంలో కొంతమంది భూ బకాసూరులు ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో స్థానిక కురుములు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని స్థానికులు రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు,రాష్ట్ర బిసి మోర్చ ఉపాధ్యక్షుడు చీర సత్యనారాయణ,శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు.ఆయన వెంటనే జీహెచ్ఎంసీ,రెవెన్యూ ఇతర ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు.

## రాజేంద్రనగర్ లోని పశువైద్య విశ్వవిద్యాలయంలో ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పి.వి.నరసింహరావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని పశు వైద్య కళాశాలలో ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య కళాశాల విస్తరణ సంచాలకులు డా. కిషన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నూతన ఢిల్లీలో "ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాలు ను లాంఛనంగా ప్రారంభించారు. వారి ప్రసంగాన్ని ఈ కార్యక్రమంలో నేరుగా దృశ్య మాధ్యమం ద్వారా ప్రసారం చేశారు.ప్రధాన మంత్రి దేశవ్యాప్తంగా పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంపు, వ్యవసాయ రంగాభివృద్ధికి రూ. 42,వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంలో పశుపోషణ, మత్స్య మరియు ఆహార ప్రాసెసింగ్ రంగాలకు రూ. 3,681 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి.కార్యక్రమానికి డా. డి. మాధురి, కళాశాల అసోసియేట్ డీన్ అధ్యక్షత వహించి ప్రసంగించారు.విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు పాల ఉత్పత్తి పెంపు, పశువుల పోషణ, వ్యాధుల నియంత్రణ, పశుగ్రాస పంటల సాగు మరియు సైలేజ్ తయారీ వంటి అంశాలపై సవివరమైన అవగాహన కల్పించారు .డా. %జష్ట్ర% సత్యనారాయణ, విస్తరణ విభాగాధిపతి .మరియు డా. %జష్ట్ర% .రామకృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్ (అగ్రోనమీ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పశువుల ఉత్పాదకత పెంపు ద్వారా రైతుల ఆదాయాన్ని ద్విగుణీకృతం చేయడం లక్ష్యంగా రూపొందించబడింది. పశు ఉత్పత్తి, పశు సంరక్షణ మరియు పోషకాహారం విషయంలో రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలి అన్నారు.డా. కిషన్ కుమార్ విస్తరణ సంచాలకులు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక రంగం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుంది అని పేర్కొనా న్నరు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పశువైద్యాధికారులు, వ్యవసాయాధికారులు, స్వయం సహాయక సమూహాల మహిళలు, రైతులు మరియు పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో ఘనంగా గ్రాడ్యుయేట్స్ ఆర్గానిక్ మార్ట్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్11(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక వైపు శనివారం గ్రాడ్యుయేట్స్ ఆర్గానిక్ మార్ట్ ను ఘనంగా ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి విచ్చేసి నిర్వాహకులతో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మిరియాల గణేష్, గుర్రం వేణు, లింగం మనోజ్ మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల మాంసాహార ప్రియుల కోసం సహజ సిద్ధంగా మేకలు కోళ్లను పెంచి మాంసాహారాన్ని అందరికీ అందుబాటు ధరల్లో తాజా మాంసాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోట ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్,ముత్యాల రాజశేఖర్,చెన్నగొని రవీందర్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జక్కిడి రఘువీరారెడ్డి, జక్కిడి శివ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన వనస్థలిపురం పోలీసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** చిట్టిల పేరుతో నమ్మినవారికి కుచ్చుటోపి పెట్టి ఓ వ్యక్తి అరెస్టు అయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ శివగంగ కాలనీకి చెందిన బుక్కి బాలకృష్ణ వనస్థలిపురంలోని మాంగల్య షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నాడు. హయత్ నగర్ మునగనూర్ ద్వారకామయి నగర్ లో నివసిస్తున్న బజ్జూరి రామచందర్ అనే వ్యక్తి 2019 సంవత్సరం నుండి ఇదే షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో గత సంవత్సరం నుండి తాను చిట్టీలు చేస్తున్నానని జీతం డబ్బులు వృధా చేయకుండా పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో ఉపయోగపడతాయని తన తోటి దాదాపు 20 మంది ఉద్యోగులను నమ్మించి చిట్టీలు వేయించాడు. వారి చిట్టి డబ్బులతో పాటుగా క్రెడిట్ కార్డులను తీసుకొని అతని అవసరాలకు 30 లక్షల రూపాయల వరకు వాడుకున్నాడు. తిరిగి వారికి డబ్బులు ఇవ్వకుండా షాపింగ్ మాల్ లో ఉద్యోగం మానేసి తాను నివసిస్తున్న ఇల్లు కూడా ఖాళీ చేసి వెళ్లిపోయాడు. ఈ విషయంపై బుక్కి బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడు బజ్జూరి రామచందర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు.



# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు

**- నేరాలు నియంత్రించేందుకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలి**
**- గంజాయి సేవిస్తే ఉపేక్షించేది లేదు.... జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం**



**కూకట్పల్లి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటేశం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వాహన తనిఖీల నిర్వహించారు. ఈ సందర్భంగా పాపి రెడ్డి నగర్, ప్రగతి నగర్ తదితర కాలనీలో పర్యటించి ఆయా కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో మాట్లాడారు.నేరాల నియంత్రణ కోసం కాలనీలలో సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గంజాయి సేవించడం వలన నష్టాలు, నేరాలు తదితర అంశాలపై కాలనీ సభ్యులకు అవగాహన కల్పించారు. నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ప్రతి కాలనీలో అమర్చుకోవాలి నేరాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని తక్షణమే తనకు అందజేయాలని ఈ సందర్భంగా సూచించారు. గంజాయి సేవించే వ్యక్తులు కటకటాల పాలు కాక తప్పదని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న తక్షణమే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. ప్రతి కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను త్వరగా అరికట్టగలమని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శివాని, సత్యం, కానిస్టేబుల్ రమేష్, స్థానిక నేతలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంలో జిల్లా అధ్యక్షుల పాత్ర కీలకం.

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికలో భాగంగా నారాయణ పేట్,మహబూబ్ నగర్ జిల్లాలకు టిపిసిసి పరిశీలకులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,తెలంగాణ ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఎఐసిసి పరిశీలకులుగా హజరైన ఎమ్మెల్సీ నారాయణస్వామితో పాటు వారు నారాయణపేటలోని సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పాత్ర చాలా కీలకమని అన్నారు.గతంలో జిల్లా అధ్యక్షులను డైరెక్టుగా నామినేట్ చేసేవారని,కానీ అహ్మదాబాద్ ప్లీనరీలో ఎఐసిసి అగ్ర నాయకులు,ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జిల్లా అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయాల ద్వారా నియమించాలని,కార్యకర్తలకు,నాయకులకు అందుబాటులో ఉండే వ్యక్తులను జిల్లా అధ్యక్షులుగా నియమించాలని చెప్పార ని,దానికి అనుగుణంగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్రానికి ఎఐసిసి




పరిశీలకులను నియమించారని,వారికి అనుబంధంగా టిపిసిసి రాష్ట్ర నాయకులను పరిశీలకులుగా నియమించిందని,తామందరం క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను టిపిసిసి కి తెలియజేస్తామని,టిపిసిసి అధ్యక్షులు ఎఐసిసి కి నివేదికను అందజేస్తారని అన్ని అభిప్రాయాలను క్రోడీకరించి సమర్థులైన వ్యక్తులకు జిల్లా కాంగ్రెస్ పగ్గాలను అప్పజెప్తారని తెలిపారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదులు ఏర్పాటు చేయడానికి ఈ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## బాబాయ్ పై కత్తితో దాడిచేసిన అన్న కుమారుడు



# హనదారులు రోడ్డు నియమాలను పాటించాలి

**- యాచారంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు**
**-తనిఖీల్లో పట్టుబడిన పదిహేను వాహనాలు**



**యాచారం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం యాచారంలో మాల్ నుంచి నగరానికి వెళ్లే వాహనాలను పోలీసులు విస్తృతంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 15 వాహనాలు పట్టుబడ్డాయని చెప్పారు. లైసెన్స్, హెల్మెట్లు, ఆర్సీలు లేని వాహనాలతో పాటు ఓవర్ స్పీడ్, పలువురు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డారని చెప్పారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటించకుండా వాహనాలు నడుపుతుండడంతోనే ఈ తనిఖీలను వేగవంతం చేసినట్లు సిఐ చెప్పారు. వాహనాల నడిపేవారు ఆర్సి, లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని కౌన్సిలింగ్ చేశారు. వాహనదారులు ఎవరు ప్రమాదాల బారిన పడకుండా ప్రమాదాల నివారణ కోసమే తనిఖీలపై దృష్టి సారించినట్లు చెప్పారు. రోడ్డు నిబంధనలు పాటించడం వల్లే సురక్షితంగా గమ్యాలకు చేరుకోవచ్చని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

# హనుమాన్ దేవాలయం కు వాటర్ కూలర్ అందచేత

**- భక్తుల దాహం తీర్చేందుకు వాటర్ కూలర్ అందజేసిన**
**హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గంగారాం హనుమాన్ దేవాలయం కు హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ వాటర్ కూలర్ అందచేయడం జరిగింది.శనివారం దేవాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో నూతన వాటర్ కూలర్ ( 51,000 విలువ గల) దేవాలయం అధ్యక్షుడు రాధాకృష్ణ గౌడ్ కి అందచేసారు. దేవాలయం కు వచ్చిన భక్తులకు నీటి దాహం తీర్చేందుకు కూలర్ అందచేయడం పట్ల దేవాలయం కమిటీ హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొండ విజయ్ కుమార్ కి ప్రత్యేక ఆశీర్వచనం అందచేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తులసీరామ్, రవి నాయిని, శ్రవణ్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 14, 15న మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



**-నార్సింగి మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్**
**అధ్యక్ష,కార్యదర్శులు మైపాల్ యాదవ్,జనార్ధన్ రెడ్డి**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ఈనెల 14, 15న మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని నార్సింగి మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు మైపాల్ యాదవ్,జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్సింగి మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మైపాల్ యాదవ్, కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు రమ,మనీలా,లక్ష్మి రాణి పోస్టర్ను విడుదల చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండు రోజులు చర్చించి కార్మికుల సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. మున్సిపాలిటీ కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలి, ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలి, పర్మనెంట్ చేయాలి, అధికారుల వేధింపులు అరికట్టాలి అనే ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నార్సింగి యూనియన్ కోశాధికారి ఎండి హైమద్, మహేందర్, వంశీ, చందు, రామచంద్ర,శ్రీధర్, రాములు, జ్ఞానేశ్వర్, అనిత, సుకన్య,దేవదాస్,సత్యనారాయ,రవి,లలిత, లక్ష్మమ్మ,యాదమ్మ, మణికొండ మున్సిపాలిటీ నాయకురాలు చంద్రకళ, దివ్య, అంజమ్మ,మమత, సునీత,తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల ఆశాజ్యోతి ముత్తినేని వీరన్న



**మోమిన్ పెట్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న రాష్ట్ర వికలాంగులకు ఆశాజ్యోతి అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మురహరి అన్నారు. ముత్తినేని వీరన్న పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండలం, ఎన్కతల గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వికలాంగులకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఇప్పటికే ముత్తినేని వీరన్న దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. సమస్యలను సావధానంగా వినడమే కాకుండా, పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ సముచిత స్థానం కల్పించడంతోపాటు వారి సంక్షేమం కోసం సమగ్రమైన విధివిధానాలు రూపకల్పన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్కతల గ్రామ కార్యదర్శి పోతురాజు బిచ్చయ్య, కార్యనిర్వాక కార్యదర్శి కోళ్ళ రంగారెడ్డి, నాయకులు బోయ వెంకటయ్య, చిన్న జగన్, ప్యాట కిష్టయ్య, మన్నె శ్రీనివాస్, బోయిని నర్సింలు, బోయ లక్ష్మయ్య, మంగలి అనంతమ్మ, ఎర్ర అంజయ్య, మునగాల సంగయ్య, బొడ్డు పాపమ్మ, మోకిల స్వరూప, బొడ్డు ఈశ్వరమ్మ, చెర్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్, మర్పల్లి, నవాబ్ మండల ప్రజలకు



**మోమిన్ పేట్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి**
తెలియజేయునది ఏమనగా, వారాంత మార్కెట్లు, జాతరలు, ఉత్సవాల సమయంలో మొబైల్ దొంగతనాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో దొంగతనానికి గురైన ఫోన్ లోని ఉన్న బాంక్/ ద్వారా డబ్బు స్వాధీనం చేసుకుంటున్నారు. అందుచేత ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.:-
మార్కెట్ల లో మీ మొబైల్‌ను పై జేబులో పెట్టుకోవద్దు మరియు ఫోన్ పట్ల దృష్టి పెట్టి చూసుకొనేలా ఉండడం మంచిది. ఫోన్ దొంగిలించబడితే క్రింద వివరించిన చర్యలను వెంటనే చేపట్టండి.వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.మీ % మరియు బ్లాక్ చేయించండి, ఫోన్ పోయిన మరియు దొంగలించబడిన వెంటనే సిమ్ ను బ్లాక్ చేయించలేకపోతే నిందితులు ద్వారా మీ యొక్క ఫోన్ పే ,గూగుల్ పే పాస్వర్డు మార్చేసి డబ్బులను ట్రాన్స్ఫర్ చేసుకుంటారు. ( లేదా). బ్యాంక్ నీ సంప్రదించి మీ యొక్క బ్యాంక్ సేవల్ని, లావాదేవీలను నిలిపివేయించండి. (లేదా)ఫోన్‌లో లాగిన్ అయిన బ్యాంకింగ్, ఇమెయిల్, సోషల్ మీడియా పాస్‌వర్డ్‌లను వెంటనే మార్చండి.మోమిన్ పెట్, మర్పల్లి, నవాబుపేట్ మండలంలో మార్కెట్, జాతర ప్రాంతాలలో ప్రజాసంక్షేమానికి మరియు నేరాల నివారణకు శ్రీ నారాయణ రెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ మరియు శ్రీ.ఎన్ శ్రీనివాస్ రెడ్డి డిఎస్పి వికారాబాద్ సబ్ డివిజన్ ఆదేశాల మేరకు సాధారణ దుస్తుల్లో పోలీసులు, అలాగే యూనిఫార్మ్ ఉన్న పోలీసులు నియమించబడ్డారు.మరియు మార్కెట్లకు సమీపంలో పోలీస్ పెట్రోల్ మొబైల్/పోలీస్ వాహనం ఉండీ అక్కడ కూడా పోలీసు వారు అందుబాటులో ఉంటారు. మార్కెట్లో మీ యొక్క మొబైల్ దొంగిలించబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా మార్కెట్‌కు సమీపంలోని పోలీసులు దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయండి. పోలీస్ వారు మీ సమస్యను తక్షణమే స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారు.ఈ విధంగా ఫోన్పోయిన, లేదా సైబర్ మోసానికి గురైన ప్రతి కేసులో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. మీ సమస్యను వెంటనే పోలీస్ కు తెలియచేసి సహాయాన్ని కోరండి. ప్రజలు ఇలాంటి మోసపూరిత సంఘటనలు ఎదురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కు కాల్ చెయ్యండి మరియు ఏ విధమైన సైబర్ సంబంధిత మోసానికి గురి అయినట్లయితే వెంటనే మోమిన్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి రాగలరు అని శ్రీ. జి వెంకట్ మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలపడం జరిగింది.